విశాలాంధ్ర ప్రత్యేక క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎస్పి దీపిక

విశాలాంధ్ర-విజయనగరం : విశాలాంధ్ర ప్రత్యేక క్యాలెండర్ ను జిల్లా ఎస్పి ఎం.దీపిక శనివారం ఆవిష్కరించారు. ఎస్పి కార్యాలయంలో ఆమె క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె విశాలాంధ్ర సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు. విశాలాంధ్ర ప్రతి ఏట రూపొందించే ప్రత్యేక క్యాలెండర్ కోసం అనేక మంది ఎదురు చూస్తుంటారన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ సిఐ జి. రాంబాబు, పోలీస్ పి ఆర్వో పివివిఎస్-ఎన్ కోటేశ్వరరావు, విశాలాంధ్ర స్టాఫ్ రిపోర్టర్ బి.నాగేంద్రప్రసాద్, రిపోర్టర్ ఎం ప్రతాప్, అడ్వర్‌టైజ్ మెంట్ ఇన్‌ఛార్జ్ బి . గౌరినాయుడు , విశాలాంధ్ర బుక్ హౌస్ మేనేజర్ ఇబ్రహీం పాల్గొన్నారు.

తెలుగుతమ్ముళ్లలో గ్రూపుల గోల

రెండు వర్గాలుగా విడిపోయిన నేతలు

విశాలాంధ్ర-జామి: నిన్నటివరకు అంతా ఐక్యంగా ఉండి అధికార పార్టీ అరాచకాలను అరికట్టేందుకు పోరాడిన ఎస్‌కోట నియోజకవర్గ పరిదిలో ఉన్న మండలంలోని తెలుగుతమ్ముళ్లు నేడు తమలో తామే గ్రూపులతో సతమ తమవుతున్నారు. దీంతో టీడీపీ గ్రామస్థాయి నేతలు, కార్యకర్తలు, అభిమా నులు అయోమయంలో పడిపోయారు. ఎవరి తరుపున వెళితే మిగిలిన వారు ఏమనుకుంటారనే ఆందోళనతో పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉండాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. వివరాల్లోకి వెళితే జామి మండలంలోని 13 పంచాయతీలు ఎస్‌కోట నియోజకవర్గం పరిధిలో ఉన్నాయి. ఈ13 గ్రామాలకు ప్రత్యేక మండల కమిటీ కూడా ఉంది. అధ్యక్షునిగా అలమండకు చెందిన లగుడు రవికుమార్, ప్రధాన కార్యదర్శిగా జామికి చెందిన వర్రి రమణ వ్యవహరిస్తున్నారు. కొంత కాలం క్రితం ఎస్‌కోటలోకి ఎన్‌ఆర్‌ఐ గొంప కృష్ణ రంగ ప్రవేశం చేసారు. టీడీపీ తరుపున పలు సేవా కార్యక్రమాలను చేపట్టారు. ఇదంతా ఆయన ఎస్‌కోట టిక్కెట్ ఆశిస్తూ చేస్తున్నారనే వాఖ్యలు వినిపించాయి. ఆయన మాత్రం అన్ని మండలాల నేతలతో తరుచూ మాట్లాడుతూ పార్టీ టిక్కెట్ ఎవరికి ఇచ్చినా అందరం కలిసి పనిచేద్దామనే నినాదాలను ఇస్తున్నారు. కానీ జామి మండలంలోని 13 పంచాయతీల కమిటీలో మాత్రం రెండు వర్గాలుగా నేతలు చీలిపోయారనే చెప్పాలి. పార్టీ అధ్యక్షుడు గొంప కృష్ణలోకి వెళ్ళగా, ప్రధాన కార్యదర్శి మాత్రం నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే కోళ్ళ లలిత కుమారి పక్షానఉన్నారు. ఇక సీనియర్ నేతలు మాజీ జెడ్‌పిటిసి బండారు పెదబాబు, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు రెడ్డి పైడిబాబులు గొంప కృష్ణ వర్గంగా ఇప్పటికే పేరొందారు. దీంతో రెండు వర్గాలుగా కార్యక్రమాలు చేస్తుండడంతో సీనియర్ నేతలు, కార్యకర్తలు ఏమీ చెప్పలేని దుస్థితిలోపడ్డారు. మరోవైపు కోళ్ళ లలితకుమారి, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రాంప్రసాద్‌లు మాత్రం ఈవిషయంలో ఎటువంటి వాఖ్యలు చేయడంలేదు. అంతా అధిష్టానం అభీష్టం మేరకే పనిచేయాలనే సంకేతాలను ఇస్తున్నారు. ఇటీవల కాలంలో మండల కమిటీ అంతా కలిసి సమావేశమైన పరిస్థితిలేదు. దీంతో ఎవరు సమావేశం పెట్టినా గ్రామాలనుంచి నేతలు, కార్యకర్తలు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈవిషయంలో స్పష్టమైన ఆదేశాలను అధిష్టానం చేయాలని, లేకపోతే భవిష్యత్ లో ఇబ్బంది పడే అవకాశం ఉంటుందని పలువురు సీనియర్ నేతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

రైతు బాగుంటేనే దేశం బాగుంటుంది : లోకం మాధవి

విశాలాంధ్ర-భోగాపురం : రైతు బాగుంటేనే దేశం బాగుంటుందని నెల్లిమర్ల జనసేన పార్టీ నాయ కురాలు లోకం మాధవి అన్నారు. విశాఖలో నిర్వహించిన సేంద్రియ వ్యవసాయంపై శనివారం జరిగిన అవగాహన సదస్సుకు నియోజకవర్గంలో నాలుగు మండలాల నుంచి రైతులను ఆమె తీసుకొని వెళ్లారు. ఏ విధంగా వ్యవసాయం లో ముందుకు వేళ్తే లాభ దాయకం గా ఉంటుందనే దానిపై సదస్సు నిర్వహించడం జరిగిందని, సేంద్రియ వ్యవసాయం అనగా సహజసిద్ద కర్బనం కలిగియున్న మొక్కల, జంతు, నీటి వ్యర్థాలు మరియు ఇతర జీవపదార్థాలతో పాటు జీవన ఎరువులను ఉపయోగించుకొని నేలలోని పోషకాలను పంటలకు సమగ్రంగా అందే విధంగా సుస్థిర వ్యవసాయ దిగుబడులను సాధిస్తూ నేల, నీరు, వాతావరణం, కాలుష్యం కాకుండా కాపాడుతూ నేల సజీవంగా ఉండే విధంగా పంటలను పండిం చడం అని మన పూర్వికులు మనకు అందించిన వ్యవసాయ విధానం సేంద్రియం, దీన్ని మనం కాపాడుకోవాలన్నారు. రైతులు సేంద్రీయ వ్యవసాయంపై సదస్సుతో అవగాహన కలిగిందని, ఈ సందర్భంగా రైతులు లోకం మాధవి కి కృత్ఞతలు తెలిపారు.

రాజకీయలకతీతంగా సంక్షేమ పథకాలు

ఎమ్మెల్యే జోగులు, ఎమ్మెల్సీ విక్రాంత్

విశాలాంధ్ర-వంగర : పార్టీల కతీతంగా సంక్షేమపథకాలు అందజేస్తున్నట్లు రాజాం ఎమ్మెల్యే కంబాల జోగులు, ఎంఎల్‌సి పాలవలస విక్రాంత్ అన్నారు. శనివారం వంగర మండల పరిషత్ కార్యాలయంలో వై ఎస్ ఆర్ పించిను కానుకవారోత్సవాల్లో ముఖ్యఅతిధిలుగా పాల్గొన్నారు. కార్యక్రమానుద్దేశించి మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన నుండి పార్టీలతో సంబంధం లేకుండా అర్హులైన ప్రతీ ఒక్కరకీ సంక్షేమ పథకాలు అందిస్తున్నామన్నారు. గత ప్రభుత్వం పింఛన్లను ఎలా తగ్గించాలని ఆలోచనలో ఉండేదని అన్నారు. గత ప్రభుత్వం అధికారంలోఉన్నంతవరకూ రాష్ట్రం మొత్తం పైన 39 లక్షల పింఛన్లుఇస్తుండేవారని, ఈ ప్రభుత్వం ప్రస్తుతం 62.లక్షల పించునులను అందజేస్తున్నట్లు వివరించారు. ప్రజాసంక్షేమమే ముఖ్యమంత్రి ధ్యేయమన్నారు. రాష్ట్రంలో నాడు-నేడుతో పాఠశాలల అభివృద్ధి చేసారని, విద్యావ్యవస్థలో సమూలమైన మార్పులు తెచ్చారని వారన్నారు.

సంక్షేమ పథకాలకు అర్హతే ప్రామాణికం : ఎమ్మెల్యే శంబంగి

విశాలాంధ్ర-బొబ్బిలి: కుల, మత, రాజకీయాలకు అతీతంగా అర్హతే ప్రామా ణికంగా పింఛన్లు ఇతర సంక్షేమ పథకాలను పారదర్శకంగా సీఎం జగన్మోహన్ రెడ్డి అందిస్తున్నారని స్థానిక ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పల నాయుడు అన్నారు. శనివారం బొబ్బిలి పట్టణంలో గల మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన వైయస్సార్ పింఛన్ కానుక కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. నూతనంగా మంజూరైన పింఛన్లు ఆయన చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బొబ్బిలి మండల పరిధిలో 393 మందికి నూతనంగా పెన్షన్లు మంజూరయ్యాయని తెలిపారు. పేద ప్రజల సంక్షేమమే సీఎం జగన్మోహన్ రెడ్డి లక్ష్యమని అన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ శంబంగి లక్ష్మీ,వేణుగోపాలనాయుడు, జడ్పీటీసీ సంకిలి శాంతకుమారి,వైస్ ఎంపీపీ అరసాడ శంకర్రావు, తహశీల్దార్ రాజారావు, ఎంపీడీఓ అల్లూ భాస్కరరావు, అగ్రికల్చర్ ఏడి శ్యాం సుందర్రావు, వివిధ గ్రామ సర్పంచులు, ఎంపీటీసీలు సచివాలయ కన్వీనర్లు,వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

9న ఎస్.కోట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాబ్ మేళా

విశాలాంధ్ర-శృంగవరపుకోట: ఎస్.కోట ప్రభుత్వ డిగ్రీ కళాశాల శృంగవరపుకోటలో జవహర్ నాలెడ్జ్ సెంటర్ (జేకేసీ), ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో జాబ్‌మేళా ఈనెల 9న నిర్వహిస్తున్నట్లు కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఎం.రమేష్‌కుమార్ జెకెసి కోఆర్డినేటర్ తెలియజేశారు. 2019, 2020, 2021 సంవత్సరాల్లో డిగ్రీ పూర్తి చేసిన విద్యార్థులు జాబు మేళాకు ఒరిజినల్ సర్టిఫికెట్స్ తో నిరుద్యోగ యువత ప్రభుత్వ డిగ్రీ కళాశాల సెమినార్ హాల్ కు హాజరు కావలసిందిగా జాబ్ మేళా కోఆర్డినేటర్ జి.ఈరన్న తెలిపారు. నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మరిన్ని వివరాల కోసం 9000234642 నెంబర్ కు సంప్రదించాలని సూచించారు.

భోగాపురం విమానాశ్రయానికి నీటి వనరులు పరిశీలన

విశాలాంధ్ర-భోగాపురం: భోగాపురంలో నిర్మించబోయే అంతర్జాతీయ విమానాశ్రయానికి నీటి సరఫరాపై ప్రభుత్వం దృష్టి సారించింది. నీటి వనరులను రాష్ట్ర ఆర్డబ్ల్యూఎస్ చీఫ్ ఇంజనీర్ వి.రవికుమార్ విమానాశ్రయ నిర్మాణం, నిర్వహణ కు కావలసిన నీటి వనరులను సమకూర్చేందుకు సాధ్యాసాధ్యాలను పరిశీలించారు. పూసపాటిరేగ మండలంలోని కుమిలి వద్ద ఉన్న తారకరామా తీర్థసాగర్ రిజర్వాయర్, అందుబాటులో ఉన్న నదులలో నీటిని వినియోగించాలని అలాగే భోగాపురం మండలంలోని చేపల కంచేరు వద్ద సముద్రపు నీటిని డి శానిటేషన్ చేసేందుకు సాధ్యసాధ్యాలు ను అధికారులతో చర్చించారు. నీటి సరఫరాకు రూ.75 కోట్లతో ప్రస్తుతానికి ప్రతిపాదనలున్నట్లు వెల్లడించారు. కార్య క్రమంలో ఎయిర్ పోర్ట్ అదారిటిఅదికారి అప్పలనాయుడు, ఎస్.ఇ.ఉమాశంకర్, ఆర్.డబ్ల్యూ. ఎస్ .డి .ఈ జమ్మూ వైకుంఠం నాయుడు, జె.ఇ. హేమంత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

అపరాల పంట తెగుళ్ళ నివారణకు ప్రత్యేక ద్రావణం

విశాలాంధ్ర-బాడంగి/తెర్లాం : మండలంలో శనివారం రేజెరు గ్రామంలో డాక్టర్ వైఎస్ఆర్ పొలంబడి కార్యక్రమంలో భాగంగా మండల వ్యవసాయాధికారి కే.శిరీష సూచనలు మేరకు గొట్టాపు రాము పొలంలో అపరాలు పంట మీద ప్రస్తుతం వస్తున్న తెగుళ్ళు నివారణకై పుల్లటి మజ్జిగ ద్రావణం తయారు చేపించి పంట మీద పిచికారి చేసారు. ఎకరానికి 3లీ పాలు తోడు పట్టి మరో మూడు లీటర్ల నీరు కలిపి 6 రోజులు పులియబెట్టి ఈ ద్రావణం తయారు చేసి పిచికారి చేపించారు. ప్రకృతి వ్యవసాయ సిబ్బంది కన్నం నాయుడు తో వ్యవసాయ సహాయకులు వాడాడ సాయికుమార్ చేపించారు.

జిల్లాస్థాయి ఇన్స్పైర్ అవార్డుకి ఎంపికైన ఆదర్శ పాఠశాల విద్యార్థులు

ప్రిన్సిపాల్ ఈశ్వరరావు

విశాలాంధ్ర-వేపాడ: మండల కేంద్రమైన వేపాడ శివారు బక్కు నాయుడుపేటలో గల ఆదర్శ పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థులు జిల్లా స్థాయిలో ఇన్స్పైర్ అవార్డుకు ఎంపిక అయ్యారని పాఠశాల ప్రిన్సిపాల్ రావాడ ఈశ్వర రావు తెలిపారు.పాఠశాలకు చెందిన విద్యార్థులు బొత్స సింహాచలం కొత్తూరు స్నేహిత ఎర్రం శెట్టి మానసలు తయారుచేసిన ప్రాజెక్టులు 1) పేషంట్ మోనటరింగ్ సిస్టం యూజింగ్ థాట్ టెక్నాలజీ 2) డ్యూయల్ పర్పస్ టిస్యూ పేపర్ ఫ్రమ్ అలోవెరా ప్లాంట్ 3) ఎమర్జెన్సీ రిస్క్యూ సిస్టం అనే ప్రాజెక్టులను తయారుచేసి జిల్లా స్థాయికి ఎంపిక కావడం పట్ల పాఠశాల సిబ్బంది అభినందనలు తెలియజేశారు. అలాగే విద్యార్థులకు ప్రోత్సాహం అందించిన సైన్స్ సిబ్బందిని పాఠశాల ప్రిన్సిపల్ రావాడ ఈశ్వరరావు అభినందనలు తెలియజేశారు.

గంజాయితో దొరికితే కఠిన చర్యలు తప్పవు

జిల్లా ఎస్పీ దీపిక

విశాలాంధ్ర-విజయనగరం క్రైమ్: గంజాయి విక్రయించిన, రవాణ చేసిన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎస్పీ ఎం. దీపిక శనివారం ఓ ప్రకటనలో హెచ్చరించారు. గంజాయి సేవించే వారిపైన, వారికి గంజాయి విక్రయించే వారిపై కఠిన చర్యలు చేపట్టేందుకు జిల్లా పోలీసుశాఖ ఇప్పటికే ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసిందని, ఈ బృందాలు గంజాయి సేవించేందుకు అనుకూలం ఉన్న నిర్మానుష్య ప్రాంతాల్లో దాడులు చేస్తున్నట్లు తెలిపారు. గంజాయి చిన్న మొత్తాల్లో విక్రయించే వారిపైన కూడా ప్రత్యేక దృష్టి పెట్టి, ముందస్తు సమాచారాన్ని సేకరించి, వారిపై రైడ్స్ నిర్వహిస్తున్నామన్నారు. ఈ రైడ్స్లో భాగంగా గత 10 రోజుల వ్యవధిలో గంజాయి సేవించిన వారిపైన 15 కేసులు, వాటిని విక్రయిస్తున్న వారిపై మూడు కేసులు నమోదు చేసి, నిందితులను రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు. ఈ బృందంలో 5 గురు కానిస్టేబుళ్లను ఎస్పీ ప్రత్యేకంగా అభినందించి, ప్రశంసా పత్రాలను, ప్రోత్సాహక బహుమతులను అందజేసినట్లు చెప్పారు.

లబ్ధిదారులందరూ ఇంటి నిర్మాణం చేపట్టాలి

విశాలాంధ్రదెంకాడ: మండలంలోని రఘు మండ జగనన్న కాలనీ శనివారం ఎంపీడీవో డిడి స్వరూప రాణి సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడ జరుగుతున్న గృహ నిర్మాణాలను పరిశీలించి ఇప్పటికీ లబ్ధిదారులు ఇంటి పని ప్రారంభించిన వారిని త్వరగా పని మొదలు పెట్టాలని లేనిచో ఇంటి పట్టా రద్దు చేయబడుతుందని తెలిపారు. అనంతరం అనంతరం సచివాలయాన్ని సందర్శించి రికార్డులను పరిశీలించారు సచివాలయ సిబ్బంది విధిగా డ్రెస్ కోడ్ పాటించాలని సూచించారు.

సత్యా కళాశాలలో యువత సమస్యలపై అవగాహన

విశాలాంధ్ర-విజయనగరంటౌన్: స్థానిక తోటపాలెంలో గల సత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలలో ప్రస్తుత సమాజంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు, చెడు వ్యసనాల వైపు విద్యార్థులు ఏ విధంగా దారి మల్లుతున్నారనే అంశాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో విజయనగరం వన్‌టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీ వెంకట్రావు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడడం జరిగింది. ఆయన విద్యార్థులకు చెడు వ్యసనాలకు అంటే జూదము, తాగుడు మాదకద్రవ్యాలు తీసుకొని వాటిపై ప్రస్తుత సమాజంలో ఏ విధంగా యువత దారి మల్లుతుందో వివరించారు. విద్యార్థులు అనవసరమైన విషయాలపై దృష్టిని సారించి అనేకమైన సమస్యల్లో ఇరుక్కుంటున్నారని, అందువల్ల ఎటువంటి చెడు వ్యసనాలు వైపు గాని చెడు అలవాట్లు వైపు కానీ వెళ్లకుండా తమ భవిష్యత్తును ఏ విధంగా ఉన్నతంగా తీర్చిదిద్దుకోవాలో వివరించారు. యువత టెక్నాలజీని దుర్వినియోగం చేస్తున్నారని, ఎంతో మంది విద్యార్థులు చిన్నచిన్న విషయాలకు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని, ఒక నిండు జీవితం ఈ విధంగా అంతం చేసుకోవడం చాలా విచారించదగ్గ విషయమన్నారు. ఏ పని చేసినా ఒకటికి రెండు సార్లు ఆలోచించి చేయాలని, ఈ సందర్భంగా విద్యార్థులకు అనేక విషయాలపై మాట్లాడించి చక్కగా మాట్లాడిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. మరియు ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులందరికీ కూడా బహుమతులను ఇచ్చారు. ఈ విధంగా విద్యార్థులను ప్రోత్సహించి మంచి మార్గంలో నడవ వలసినదిగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల వు ప్రిన్సిపాల్ డాక్టర్. ఎం. వి. సాయి దేవ మని కళాశాల ఎన్సిసి ఆఫీసర్ కెప్టెన్ ఎం. సత్యవేణి అధ్యాపకులు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు అవంతీస్ సెయింట్ థెరిస్సా ఇంజినీరింగ్ కాలేజీ విద్యార్థులు

విశాలాంధ్ర-గరివిడి: స్థానిక గరివిడి, అవంతీస్ సెయింట్ థెరిస్సా ఇంజనీరింగ్ కాలేజీలో ఈ నెల 5, 6, 7 తేదీల్లో జిల్లాస్థాయి ఇంటర్ పాలిటెక్నిక్ స్పోర్ట్స్ & గేమ్స్ (ఐపిఎస్‌జిఎమ్) వారి ఆధ్వర్యంలో ఎంఆర్ ఏజిఆర్ గవర్నమెంట్ పాలిటెక్నిక్ కాలేజీలో వివిధ క్రీడాపోటీలు జరిగాయి. ఈ పోటీల్లో జిల్లాలో ఉన్న 17 గవర్నమెంట్, ప్రైవేటు పాలిటెక్నిక్ కాలేజీల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటీల్లో మన కాలేజీ విద్యార్థులకు కబడ్డీ బాయ్స్, బాడ్మింటన్ గర్ల్స్ సింగిల్,టేబుల్ టెన్నిస్ బాయ్స్ సింగిల్, టేబుల్ టెన్నిస్ గర్ల్స్ డబుల్స్ ల్లో మొదటి బహుమతిని, టేబుల్ టెన్నిస్ బాయ్స్ డబుల్స్ లో ద్వితీయ బహుమతిని, 200 మీటర్స్ గర్ల్స్ ,800 మీటర్స్ గర్ల్స్ ,షాట్ పుట్, డిస్కస్ త్రో, 200 మీటర్స్ బాయ్స్ ,100 మీటర్స్ బాయ్స్ లల్లో తృతీయ బహుమతిని సాధించారు. అలాగే కబడ్డీ లో బెస్ట్ డిఫెండర్ సాధించారు.ఎమ్.భార్గవ్,ఎన్.హరిక్రి ష్ణ ,ఏ.శోభన్,నవ్య , స్రవంతి, కంది స్వప్న, తేజవర్ధన్, రమ్య, అలేఖ్య, కిషోర్, శివశంకర్, ప్రసాద్, ఐ.గంగరాజు, ఎమ్.గణేష్ దొర తదితర విద్యార్థులు ఈ బహుమతులను సాధించారు. పోటీల్లో గెలుపొందిన విద్యార్థులు ఫిబ్రవరి 1,2, 3 తేదీల్లో విజయవాడ గవర్నమెంట్ పాలిటెక్నికల్ కాలేజ్ లో జరగబోయే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారు.ఈ సందర్భంగా కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ వి.జాషువ జయప్రసాద్ విద్యార్థిని, విద్యార్థులను అభినందించారు. విద్యార్థులకు శిక్షణ ఇచ్చిన వ్యాయామ ఉపాధ్యాయుడు వద్దాది వెంకట కుమార్ ను అభినందించి, భవిష్యత్తులో మరింతగా శిక్షణ ఇచ్చి మరెన్నో పథకాలు సాధించేదిగా ముందుకుసాగాలని కోరారు ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ బి.వెంకటరమణ, ఏవో జి.అనిల్ కుమార్,కాలేజీ వ్యాయామ ఉపాధ్యాయులు వద్దాది వెంకట కుమార్,ఎమ్.ఈశ్వరావు పాల్గొన్నారు

పార్వతీపురం మన్యం

మాజీ సర్పంచ్‌ను పరామర్శించిన టీడీపీ నాయకులు

విశాలాంధ్ర -సీతానగరం: బలిజిపేట మండలంలోని శివరాం పురం గ్రామ మాజీ సర్పంచ్ రెడ్డి తిరువతినాయుడు ఇటీవల జరిగిన ప్రమాదంలో కాళ్ళుకు దెబ్బ తగలడంతో మండల టీడీపీ నాయకులు పెంకి వేణుగోపాలనాయుడు, వాడాడ రాము, శ్రీనివాసరావులు వెళ్లి పరామర్శ చేశారు.ఈసందర్భంగా కొద్ది సేపు వారు నియోజకవర్గంలో రాజకీయాలపై మాట్లాడుకున్నారు.

ప్రతి ఒక్కరూ డ్రైడే పాటించాలి

ఎమ్మెల్యే జోగారావు

విశాలాంధ్ర -పార్వతీపురం టౌన్: ప్రతి ఒక్కరూ డ్రైడేను విధిగా పాటించాలని ఎమ్మెల్యే అలజంగి జోగారావు అన్నారు. డ్రైడేలో భాగంగా జిల్లా మలేరియా అధికారితో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలతో మాట్లాడుతూ డ్రై డే ను ప్రతి శుక్రవారం పాటించాలని తద్వారా దోమలను నివారించవచ్చని అన్నారు. శుక్ర వారం ఇంట్లో అన్ని పాత్రలను ఖాళీ చేసి ఎండలో పూర్తిగా అరవేయాలని తద్వారా అందులో ఉండే బ్యాక్టీరియా, లార్వా పూర్తిగా నశించిపోతుందని పేర్కొన్నారు. డ్రై డే పాటించడం తమ బాధ్యతగా భావించాలని సూచించారు. దోమల నివారణకు ఇది అత్యంత ఆవశ్యమని చెప్పారు. దోమల నుండి ప్రతి ఒక్కరూ రక్షణ పొందాలని అందుకు దోమతెరలను, దోమనిరోధకాలను వినియోగించాలని సూచించారు. ఆరోగ్యం పట్ల ప్రజలు అవగాహన కలిగిఉండాలని అన్నారు. ఆరోగ్యమే మహా భాగ్యం అనే నానుడిని ప్రతి ఒక్కరూ పాటించాలని అన్నారు. కార్యక్రమంలో జిల్లా మలేరియా అధికారి కె. పైడి రాజు, సిబ్బంది స్థానికులు పాల్గొన్నారు.

పసుకుడిలో హెల్త్ సెంటర్ సేవలు

విశాలాంధ్ర -భామిని: పసుకుడి పంచాయతీ కేంద్రంలో హెల్త్ సెంటర్ సేవలను సర్పంచ్ బెవర భార్గవ నాయుడు అందుబాటులో ఉన్నాయని సద్వినియోగపరచుకుకోవాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా హెల్త్ సెంటర్ ప్రారంభించిన ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో అందరకీ మెరుగైన వైద్యసేవల అందించేందుకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తలపెట్టిన గ్రామ సచివాలయ పరిధిలో హెల్త్ సెంటర్ ఏర్పాటుతో గ్రామీణ ప్రాంత రోగులకు 14రకాల వైద్య సేవలు అందు తాయఅన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ గౌడు దీనబంధు, ఎం.ఎల్.పి.హెచ్ లోపింటి శ్రావణి, అనురాధ, ఈశ్వరి తదితరులు పాల్గొన్నారు.

గుచ్చిమిలో రెండోరోజు కొనసాగిన గడప గడపకు ...

విశాలాంధ్ర -సీతానగరం: మండలంలోని గుచ్చిమి గ్రామంలో ఎమ్మెల్యే అలజంగి జోగారావు సారధ్యంలో "గడప గడపకు మనప్రభుత్వ" కార్యక్రమంను శనివారం రెండో రోజు నిర్వహించారు. గ్రామంలో ఎమ్మెల్యే జోగారావు గడప గడపకు వెళ్లి ప్రజలనుకలుసుకుని వారి యోగక్షేమాలను తెలుసుకొని,వారికి ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు గూర్చి ఆరా తీశారు.రానున్న ఎన్నికల్లో ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని ఆశీర్వదించి, దీవించి మరలా ముఖ్యమంత్రి చేయాలని, తనకు కూడా ఆశీస్సులను అందజేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే తోపాటు ఎంపీపీ బలగ శ్రీరాములు నాయుడు, జడ్పీటీసీ బాబ్జి,మండల వైసీపీ అధ్యక్షులు బొంగు చిట్టిరాజు, సర్పంచ్ మర్రావు శ్రీదేవి ధనంజయ, ఎంపీటీసీ జగదీశ్వరరావు, మాజీ ఎంపిటిసి వెంకటరమణ, మన్మధరావు, చిన్నంనాయుడు, అప్పల నాయుడు, ఎంపిడిఓ కృష్ణ మహేష్ రెడ్డి, మండల అధికారులు, నాయకులు పోల ఈశ్వరనారాయణ, ఆర్వీపార్థసారథి, అం బటి కృష్ణంనాయుడు, సర్పంచుల మహేష్, అన్నంనాయుడు, బొన్నాడ తిరుపతిరావు, లక్ష్మణ రావు, రామారావు, తిరుపతిరావు, నారాయణ రావు, ఉమా, శ్రీనివాసరావు, భాస్కరరావు, బురిడి సూర్యనారాయణ, రెడ్డి జగదీశ ,సర్పంచ్లు, ఎంపీటీసీలు,నాయకులు, కన్వీనర్లు, సచివాలయఉద్యోగులు, వాలంటీర్లు, గృహ సారథులు, కార్యకర్తలు, గ్రామప్రజలు పాల్గొన్నారు.

కురుపాం లో ధాన్యం కొనుగోలు సమస్యకు పరిష్కార చర్యలు

విశాలాంధ్ర-కురుపాం: మాజి ఉప ముఖ్య మంత్రి, ఎమ్మెల్యే పాముల పుష్ప శ్రీవాణి వ్యవసాయ అధికారులు మరియు సివిల్ సప్లై అధికారులతో ధాన్యం కొనుగోలుపై సమీక్ష నిర్వహించారు.. మండల వారీగా ఎక్కడ ధాన్యం కొనుగోలు వెనుకబడి ఉందో తెలుసుకొని జిల్లా అధికారులతో అక్కడినుంచి మాట్లాడి సమస్యను పరిష్కారం చేశారు. అదే సమయంలో ప్రభుత్వం కూడా మిల్లుల బ్యాంక్ గ్యారంటీ, కొనుగోలు 1:4 చేయడం వల్ల ఎక్కడైతే ధాన్యం లారీలతో ఉండిపోయిందో అక్కడ ట్రక్ సీట్లు వేగ వంతం చేసి ధాన్యం మిల్లులకు చేరే విధంగా చర్యలు తీసుకున్నారు. అలాగే కొనుగోలు ప్రారంభ దశలో జిల్లా అధికారులతో మాట్లాడి ఎక్కడెక్కడ గన్ని బ్యాగ్స్ సమస్యవుందో అక్కడ సమస్య పరిష్కారం అయ్యే విధంగా చర్యలు తీసుకున్నారు. జిల్లా ట్రాన్స్పోర్టు అధికారులతో కూడా మాట్లాడుతూ అవసరమైన చోట ధాన్యం తరలించడానికి వాహనాలను ఏర్పాటు చేయాలని కోరారు.. గరుగుబిల్లి మండలంలోని మిల్లులకు ఇతర నియోజక వర్గాలకు ట్యాగింగ్ నిలుపుదల చేసి కేవలం నియోజకవర్గ పరిదిలోని ఆర్.బి.కెలకు మాత్రమే అనుసందానం చేయించడం ద్వారా చాలా వరకు దాన్యం కొనుగోలు సమస్యకు పరిస్కారం చేశారు. అలాగే ఉల్లిబద్ర లో గల శ్రీ విజయ దుర్గరైస్ మిల్లును కేవలం ఉల్లిబద్ర ఆర్‌బీకేకు మాత్రమే అనుసందానం చేయడం ద్వార అక్కడ సమస్యకు పరిస్కారం చూపించారు. ఇంకా ధాన్యం కొనుగోలు సమస్య ఎక్కడ వుంటే తమ దృష్టికి తీసుకు వచ్చినట్టైతే సమస్యను పరిస్కారం చేస్తామని మన కురుపాం శాసన సభ్యులు పాముల పుష్ప శ్రీవాణి తెలిపారు.

చట్టాలపై అవగాహన సదస్సు : జిల్లా జడ్జి జునైద్ అహ్మద్ మౌలానా

విశాలాంధ్ర-సీతంపేట: ఐటిడిఏ ఎస్ ఆర్ శంకర సమావేశం మందిరంలో న్యాయ విజ్ఞాన సదస్సులో భాగంగా ప్రజలకు, ప్రభుత్వ అధికారులకు చట్టాలపై అవగాహన కార్యక్రమాన్ని జిల్లా జడ్జ్ జునైద్ అహ్మద్ మౌలానా అవగాహన కల్పించారు. న్యాయ బంధువు యాప్ ద్వారా ఉచిత న్యాయం అందించ బడునని లీగల్ సర్వీస్ అథారిటీ సద్విని యోపర చుకోవాలని తెలియజేశారు. ఐటీడీఏ పీవో బి నవ్య మాట్లాడుతూ ప్రజలు మంచి ఆలోచనలతో జీవించాలని ప్రతి ఒక్కరు తమ విధులను సక్రమంగా నిర్వర్తించి అభివృద్ధికి పాటుపడాలని తెలిపారు మహిళలందరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని ఏజెన్సీలో నాటు సారా పూర్తిస్థాయిలో నియంత్రించాలని తెలిపారు, కార్యక్రమంలో ఆర్ సన్యాసినాయుడు జిల్లా సివిల్ జడ్జి, ఏ విజయ రాజ్ కుమార్ జూనియర్ సివిల్ జడ్జి పాలకొండ, ఆర్ సత్యనారాయణ బార్ అసోసియేషన్ పాలకొండ, గీతాంజలి ఎంపీడీవో, కృష్ణారావు డిఎస్పి పాలకొండ, సిడిపిఓ పిరంగలక్ష్మి, ఐటిడిఏ, సచివాలయ సిబ్బంది, ఐటిడి సిబ్బంది పాల్గొన్నారు.

హరిజన, గిరిజన మత్సకారులకు ఉచితంగా టీటీడీ శ్రీవారి దివ్యదర్శనం

విశాలాంధ్ర -పార్వతీపురం రూరల్ : హరిజన గిరిజన మత్స్యకారులకు ఉచితంగా తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీవారి దివ్య దర్శనం కల్పించడం జరుగుతుందని సమరసత సేవా ఫౌండేషన్ సభ్యులు తెలిపారు. శనివారం మండలంలోని చప్పవాని వలస , పిండి లోవ గ్రామాల్లో ఉన్న ప్రజలకు ప్రత్యేక వాహనంతో దివ్య దర్శనమునకు వెళ్లారు. సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో, తిరుమల తిరుపతి దేవస్థానం వారి సహకారంతో పార్వతీపురం మన్యం జిల్లా లో హరిజన గిరిజన మత్స్యకార గ్రామాల్లో ఎనిమిది గ్రామాలకు ఆలయాలు మంజూరయ్యాయన్నారు. అందులో భాగంగా వాళ్ళందరికీ శ్రీవారి దివ్య దర్శనం ఏర్పాటు జరిగిందని తెలిపారు ఇందులో భాగంగా.పార్వతీపురం మండలం లో చప్పవానివలస, పిండి లోవ గ్రామాలు ఉదయం 5గంలకు బస్సులు బయలు తిరుమల కు బయలు దేరడం జరిగిందన్నారు. పిండిలోవ లో ఈ బస్సును గ్రామ పెద్దలు మాజీ ఏఎంసీ చైర్మన్ భీమవరపు క్రిష్ణ , మాజీ సర్పంచ్ మడక విశ్వనాథం , డీకే పట్నం గ్రామ పెద్దలు గౌరజాన లక్ష్మణరావు సమరసత సేవా ఫౌండేషన్ ధర్మప్రచారకులు డి.సురేష్ లు జెండా ఊపి బస్సు ను బయిలు దేరించడం జరిగిందని తెలిపారు ఈ ప్రాంతంలో ఉన్న హరిజన గిరిజన మత్స్యకారులకు అవకాశం రావడం ఎంతో శుభపరిణామని తెలిపారు.

కొటియా గ్రామాల్లో ఫ్యామిలీ డాక్టర్ వైద్య శిబిరం



విశాలాంధ్ర-సాలూరు రూరల్: వివాదాస్పద ఏఓబి సరిహద్దు అయిన కొఠియా గ్రామాలలో గంజాయి భద్ర, కొఠియా, ఎగువశెంబి గ్రామాలలో కుటుంబ వైద్య శిబిరాన్ని శనివారం వైద్య ఆరోగ్యశాఖ అధికారులు ఏర్పాటుచేశారు.శుక్రవారం వైద్య శిబిరం నిర్వహణకు వెళ్లిన ఆంధ్ర అధికారులను ఒడిశా అధికారులు అనుమతి లేదని అడ్డుకున్నారు.పై విషయం కలెక్టర్ నిశాంత్ కుమార్ దృష్టికి రాగా కొఠియా గ్రామాల్లో వైద్య శిబిరం నిర్వహణకు కోరాపుట్ జిల్లా అధికారులతో చర్చించారు. ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలకు అవాంతరాలు కల్పించరాదని స్పష్టం చేశారు. ఈ మేరకు శనివారం తగిన భద్రత ఏర్పాటు చేసి వైద్య బృందాన్ని పంపించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు కొఠియా ప్రజలకు అందించుటకు అన్ని చర్యలు తీసుకుంటావనన్నారు. ఫ్యామిలీ డాక్టర్ విధానంలో తోణాం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారి అజయ్, 104 వాహనం సిబ్బంది వైద్య సేవలు అందించారు. గర్భిణీలు, బాలింతలు, అంగన్వాడి కేంద్రాలలో చదువుతున్న పిల్లలు, పాఠశాల విద్యార్థులు, వృద్ధులకు వైద్యసేవలు అందించారు. మొత్తం 62 మంది కి వైద్య తనిఖీలు నిర్వహించారు. గర్భిణీలు ముగ్గురు, బాలింతలు ముగ్గురు, జ్వరాలతో బాధపడుతున్న వారు నలుగురు, పిల్లలు ఆరు గురు ఉన్నారు. 49 మందికి వివిధ రకాల ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. జిల్లా కలెక్టర్ సహకారంతో వైద్య శిబిరం విజయవంతంగా నిర్వహించామని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. బగాది జగన్నాథ రావు తెలిపారు.ఈ కార్యక్రమానికి కొఠియా సిఐ రోహిణిపతి,సాలూరు రూరల్ సిఐ ధనంజయనాయుడు,సాలూరు రూరల్ యస్సై ప్రయోగమూర్తి ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు.

నేడు 'మాయ' పుస్తకావిష్కరణ

విశాలాంధ్ర-కురుపాం: స్నేహకళాసాహితీ ఆధ్వర్యంలో నేడు ప్రముఖ రచయిత, ఉత్తరాంధ్ర కథకుడు గంటేడ.గౌరునాయుడు రచించిన "మాయ" పుస్తకావిష్కరణ స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలలో చేపట్టనున్నట్లు నిర్వాహకులు జి.రామకృష్ణ, ఎం.జగదీష్, ఎ.జగదీష్ లు తెలిపారు.

పింఛన్ల పంపిణీలో దేశంలోనే చరిత్ర సృష్టించిన సీఎం

డిప్యూటీ సిఎం రాజన్నదొర

విశాలాంధ్ర-పాచిపెంట: భారతదేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా పింఛన్లు పంపిణీ చేసి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి చరిత్ర సృష్టించారని అందుకు మనమంతా రుణపడి ఉన్నామని డిప్యూటీ సీఎం పీడిక రాజన్న దొర పేర్కొన్నారు. శనివారం పాచిపెంట మండలం ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో నూతన పింఛన్ల పంపిణీ వారోత్సవాలు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రాజన్న దొరకు స్థానిక అధికారులు నాయకులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేపడుతున్న సంక్షేమ పథకాలన్నీ నిరాటంకంగా కొనసాగాలంటే మరల వైయస్ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా గెలిపించే బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. పాచిపెంట మండలానికి 330 కొత్తగా పెన్షన్లు మంజూరు చేశామని తెలిపారు. అరకు ఎంప గొడ్డేటి మాధవి మాట్లాడుతూ మన ముఖ్యమంత్రి రాష్ట్ర అభివృద్ధికి అహర్నిశలు శ్రమిస్తున్నారని, మరిన్ని సంక్షేమ పథకాలు అమలుచేయాలన్నా.. నడుస్తున్న సంక్షేమ పథకాలు కొనసాగాలన్నా మరలా ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి రావాలని ఆమె ప్రజలను కోరారు. కార్యక్రమానికి పాచిపెంట మండల అధ్యక్షురాలు బి.ప్రమీల, ఎంపీడీవో లక్ష్మీకాంత్, మండల పార్టీ అధ్యక్షులు గొట్టాపు ముత్యాల నాయుడు, కార్యదర్శి చిన్నబాబు, పలువురు ప్రజాప్రతినిధులు, మండలంలో గల వివిధ శాఖల అధికారులు, వైయస్సార్ వైయస్సార్ పార్టీ అభిమానులు హాజరయ్యారు..

రానున్న ఎన్నికల్లో వైసీపీ కి తగిన బుద్ధిచెప్పండి

విశాలాంధ్ర-కురుపాం: రానున్న ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పడానికి సిద్ధంకావాలని కురుపాం నియోజకవర్గ టీడీపీఇన్చార్జి టి జగదీశ్వరి పిలుపునిచ్చారు.శనివారం గుమ్మలక్ష్మీపురం మండలం జర్న గిరిజన గ్రామంలో ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జగదీశ్వరి మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం హరిజన గిరిజన బడుగు బలహీన వర్గాల కు తీవ్ర అన్యాయం చేస్తుందని నిత్యవసర వస్తువులు, కరెంట్ చార్జీలు, గ్యాస్ ధరలు విపరీతంగా పెంచి పేద ప్రజల నడ్డి విరిచిందన్నారు. గిరిజన ప్రాంతం అభివృద్ధికి దూరంగా ఉందని ఆమె అన్నారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మాజీ సర్పంచ్ కోటేశ్వరరావు క్లస్టర్ ఇంచార్జ్ దాసు గారు యూనిట్ ఇంచార్జ్ ధర్మారావు గారు నరేష్ గారు ఎస్సీ సెల్ అధ్యక్షుడు రమేష్ సుందర్రావు తదితర నాయకులు పాల్గొన్నారు.

సహాయ పునరుత్పత్తి కేంద్రాన్ని తనిఖీ చేసిన వైద్య ఆరోగ్య బృందం

విశాలాంధ్ర -బెలగాం: పార్వతీపురం మన్యం జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి (డిఎం %d% హెచ్ఓ) డా. బి. జగన్నాధరావు అధ్యక్షతన జిల్లా స్థాయి తనిఖీ బృందం శనివారం స్థానిక జయశ్రీ ఆసుపత్రిని తనిఖీ చేశారు. ఇటీవల జయశ్రీ ఆసుపత్రి వారు ఆన్ లైన్లో ఎ.ఆర్.టి లెవెల్ ఫెర్టిలిటీ కేంద్రం కొరకు దరఖాస్తు చేయగా తనిఖీ బృందం ఆసుపత్రి పరిసరాలు, ఎక్విప్ మెంట్, యంత్రాలు, ప్రొసీజర్, ఉద్యోగులు మొదలైన వాటిని పరిశీలన చేశారు. తనిఖీ బృందంలో డిఎం %d% హెచ్ఓతో పాటు గైనకాలజిస్టు డా. బి. సాగరిక, ప్రధాన రేడియాలజిస్టు, డా. రాజేష్, ప్రోగ్రాం అధికారి డా. టి. జగన్మోహ నరావు, ఎనిడిమియాలజిస్టు డా. ఎం. నవీన్ కుమార్ డెమోలు పాల్గొన్నారు.

ఆదారి తులసీరావు మృతికి సంతాపం తెలిపిన జెడ్పీ చైర్‌పర్సన్

విశాలాంధ్ర-విజయనగరం : ఆదారి తులసీరావు కుటుంబ సభ్యులను జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ మజ్జి శ్రీనివాసరావు శనివారం పరామర్శించారు. ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన విశాఖ డైరీ చైర్మన్ స్వర్గీయ ఆదారి తులసీరావు స్వగృహంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. జిల్లా పరిషత్ చైర్ పర్సన్ మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) తోపాటు రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ బొడ్డేటి ప్రసాద్, పలాస నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పరిశీలకులు కె.వి సూర్యనారాయణ రాజు (పులి రాజు) తులసీరావు మృతికి తమ సంతాపం తెలిపారు.

జిల్లాలో బెంతు ఒరియలు లేరు : గిరిజన ఐక్య వేదిక

విశాలాంధ్ర-భామిని: శ్రీకాకుళం జిల్లాలో బెంతు ఒరియలు లేరు, వారంతా ఒరియా వడ్డీ కులస్తులు. రాష్ట్ర ప్రభుత్వం బెంతు ఒరియా, బోయ కుల లను ఎస్.టి జాబితాలో చేర్చేందుకు నియమించిన వన్ మ్యాన్, శామ్యూల్ ఏకసభ్యకమిషన్ కు గిరిజన ఐక్య వేదిక వినతి. జిల్లాలో బెంతు ఒరియా లేరని వారి వడ్డీ కులస్తులు ఉన్నారని కమిషన్ ఎదుట ఐక్య వేదిక రాష్ట్ర ప్రధానకార్యదర్శి బిడ్డిక తేజేశ్వరావు ఖతపూర్వకంగా విన్నవించారు. ఇతర కులాలను గిరిజన జాబితాలో చేర్చ నిజమైన గిరిజనులకు అన్యాయం జరుగుతుందని, ఇప్పటికే ఎస్.టి.ఆర్.,టి. ఐ లు రెండు పర్యాయాలు నివేదిక ప్రభుత్వం కు అందజేశాయని, జిల్లాలో 6మండలాల పరిధిలో రెవెన్యూ తహశీల్దర్లు,ఐటిడిఏ ఆర్డీవో , సమగ్రమైన నివేదికలను సమర్పించయని, ప్రొఫెసర్ సత్యపాల్ కమిటీ, ఏకసభ్య కమిషన్ నివేదికలు ప్రభుత్వం కు వాస్తవ నివేదిక అందజేశాయిని వినతులు మీరు వాస్తవాలను ప్రభుత్వం కు నివేదించాలని ఇప్పటికే 75ఏళ్ల స్వాతంత్ర్యం లో ఆర్థికపరంగా, సామాజికంగా గిరిజనులు విద్య, ఉపాధిలో అత్యంత వెనుక బాటుతనంలో ఉన్నారని, కమిషన్ రాష్ట్ర ప్రభుత్వం కు వాస్తవ నివేదిక అందజేయాలని కోరారు. ఈ మేరకు శుక్రవారం శ్రీకాకుళం జిల్లా కలెక్టర్ కార్యాలయం కమిషన్ కు విన్నవించారు. ఈ కార్యక్రమంలో ఐక్య వేదిక ప్రతినిధులు బిడ్డిక ఉమామహేశ్వరరావు, చౌదరి లక్ష్మీనారాయణ, హిమరిక మోహనరావు తదితరులున్నారు.

జిల్లాలో గ్రాడ్యుయేట్ ఓటర్లు 58,060

ఓటు నమోదు, మార్పులకు ఇంకా అవకాశం

జిల్లా రెవెన్యూ అధికారి ఎం.గణపతిరావు

విశాలాంధ్ర-విజయనగరం : ఉత్తరాంధ్ర పట్టభద్రుల నియోజకవర్గ ఎన్నికలకు సంబంధించి, జిల్లాలో గ్రాడ్యుయేట్ ఓటర్లు 58,060 మంది ఉన్నారని, జిల్లా రెవెన్యూ అధికారి ఎం.గణపతిరావు చెప్పారు. ఎంఎల్సి ఓటర్ల జాబితాలో పేర్లు నమోదు చేసుకొనేందుకు, పట్టభద్రులకు ఇంకా అవకాశం ఉందని చెప్పారు. ఉత్తరాంధ్ర పట్టభద్రుల నియోజకవర్గం శాసన మండలి ఎన్నికలకు నోటిఫికేషన్ వెలువడి, నామినేషన్ల గడువు ముగియడానికి 10 రోజుల ముందు వరకు ఓటర్ల జాబితాలో పేరు చేర్చించుకోవడానికి అవకాశం ఉందని తెలిపారు. ఈ అవకాశాన్ని పట్టభద్రులు వినియోగించుకోవాలని ఆయన కోరారు. ఓటు చేర్చించుకోడానికి ఫారమ్-18, అభ్యంతరాలు, మార్పులు, చేర్పులకు ఫారమ్-7, ఫారమ్-8 ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఎంఎల్సి ఓటర్ల జాబితాను ఇటీవలే ప్రచురించిన నేపథ్యంలో, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో డిఆర్ఓ తన ఛాంబర్‌లో శనివారం సమావేశాన్ని నిర్వహించారు. ఓటర్ల జాబితా వివరాలను వెల్లడించారు. ఉత్తరాంధ్ర పట్టభద్రుల నియోజకవర్గంలో గతంతో పోలిస్తే ఓటర్ల సంఖ్య గణనీయంగా పెరిగిందన్నారు. మొత్తం నియోజకవర్గంలో 2,83,749 మంది ఓటర్లు ఉన్నారని, వీరిలో 58,060 మంది మన జిల్లాలోనే ఉన్నారని వివరించారు. ఓటర్ల జాబితాలను ఎన్నికల కమిషన్ వెబ్‌సైట్ లో పొందుపరచడం జరిగిందని చెప్పారు. ఈ సమావేశంలో ఎలక్షన్ సూపరింటెండెంట్ పివి మహేష్, వైఎస్ఆర్‌సిపి నాయకులు రొంగలి పోతన్న, రెడ్డి, టిడిపి నాయకులు సిహెచ్ కుటుంబరావు, కాంగ్రెస్ నాయకులు ఎస్.సతీష్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

యువశక్తిని విజయవంతం చేయాలి

జనసేనపార్టీ పీఏసీ సభ్యులు పితాని బాలకృష్ణ

విశాలాంధ్ర-విజయనగరంటౌన్: సుభద్రాపురం జంక్షన్ సమీపంలో ఈ నెల 12న జనసేన పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న యువశక్తి సభను విజయవంతం చేయాలని జనసేనపార్టీ పీఏసీ సభ్యులు పితాని బాలకృష్ణ పిలుపునిచ్చారు. శని వారం గురాన అయ్యలు ఆధ్వర్యంలో స్థానిక గాయిత్రి డిగ్రీ కళాశాల లో విద్యార్థిని విద్యార్థులతో సమావేశం నిర్వహించి..యువ శక్తి సభ గురించి వివరించారు. అనంతరం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పితాని బాలకృష్ణ మాట్లాడుతూ ఉత్తరాంధ్ర యువత విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాల కోసం ఇతర ప్రాంతాలకు వలస పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఉత్తరాంధ్ర వెనుకబాటుతనం పోగొట్టడానికి, యువ తలో చైతన్యం తెచ్చేందుకు జనసేన అధినేత పవన్‌కల్యాణ్ యువశక్తి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. సీఎం జగన్ పరిపాలనా వైఫల్యంతో యువత నిరుద్యోగ సమస్యను ఎదుర్కొంటున్నదని, కొందరు యువకులు గంజాయికి బానిసలవుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. రాష్ట్ర ప్రభుత్వం జాబ్ క్యాలెండర్‌ను విడుదల చేయడం లేదన్నారు. మూడు రాజధానుల పేరుతో విశాఖలోని భూము లను వైసీపీ నేతలు దోచుకుంటున్నారని ఆరో పించారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి తీసుకొచ్చిన జీవో ఒకటిని జనసేన పార్టీ పరిగణలోకి తీసు కోవడం లేదని ఆయన తెలిపారు.మంత్రి రోజా నోరు అదుపులో పెట్టుకోవాలని సూచించారు. రోజా నోరు అదుపులో పెట్టుకోకపోతే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు.పార్టీ నాయకులు గురాన అయ్యలు మాట్లాడుతూ జనసేన పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించే యువశక్తి కార్యక్ర మానికి యువత సాదరంగా ఆహ్వానిస్తున్నా మన్నారు. యువశక్తి కార్యక్రమాన్ని విజయవంతం చేద్దామన్నారు. సమావేశంలో పార్టీ నాయకులు ఆదాడ మోహనరావు, కాటం అశ్విని,రాజేంద్ర, త్యాడ రామకృష్ణారావు(బాలు), రవితేజ, చక్రవర్తి, వజ్రపు నవీన్ కుమార్, పవన్ కుమార్ ,అభిలాష్ ,పవన్ కుమా, వంశీ, సాయి,మణి, రవీంద్ర, ఎంటి రాజేష్,దినేష్, సాయికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

యువత పెద్దసంఖ్యలో పాల్గొనాలి : చిలకం

శృంగవరపుకోట : జనసేన తలపెట్టిన యువశక్తి కార్య క్రమానికి యువత పెద్ద సంఖ్యలో పాల్గొ నాలని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి చిలకం మధు సూదనరెడ్డి పిలుపునిచ్చారు. శనివారం స్థానిక జన సేన పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశానికి ముఖ్యఅతిథిగా మధుసూధనరెడ్డి హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ ఉత్తరాంధ్ర యువగళాన్ని జనసేన అధినేత పవన్ కల్యాణ్ వినిపిస్తారని తెలి పారు. కార్యక్రమంలో నియోజకవర్గం నాయకుడు వబ్బిన సత్యనారాయణ, మండల పార్టీ అధ్యక్షుడు లోకాభి రామకోటీ తాండ్రంగి చంటి, పాల్గొన్నారు.

మాదక ద్రవ్యాలకు వ్యతిరేకం గా హోర్డింగ్ ల ఏర్పాటు ఫ్లెక్సీలకు విశేష స్పందన

విశాలాంధ్ర-బొబ్బిలి : నేటి యువతే యువకులంతా ఉన్నత చదువులపై ప్రత్యేక దృష్టిసారించి జీవితాలను నాశనం చేస్తున్న మాదకద్రవ్యాలు వినియో గానికి గురికాకుండా సన్మార్గంలో జీవనం గడపాలని స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో సిఐ జె భీమ్ పిలుపునిచ్చారు.శనివారం స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో స్టేషన్ ఇన్స్పెక్టర్ ఆర్. జైభీమ్ ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ డిగ్రీ కళాశాల ఆవరణలో మాదక ద్రవ్యాలకు వ్యతిరేక, అవగాహనకు సంబంధించిన సచిత్రమైన భారీ ఫ్లెక్సీలను ఏర్పాటు చేసి మాదకద్రవ్యాలు వినియోగం పైన ప్రత్యేక అవగాహన సదస్సు ఏర్పాటుచేశారు. అనంతరం ఆదివిద్యగా ఆర్టీసీ కాంప్లెక్స్ వెనుక, బొబ్బిలి మెయిన్ రోడ్డు పై గల సాయి బాబా గుడి వద్ద కుడా మాదకద్రవ్యాలు వినియోగం బారినపడకుండా ఏర్పాటుచేసిన భారీ ఫ్లెక్సీలకు విద్యార్థులు ప్రజల నుంచి మంచి స్పందన లభించింది. కార్యక్రమంలో కరెస్పాండెంట్ ప్రిన్సిపాల్ మోహన రావు,వైస్ ప్రిన్సిపాల్ వెంకట రమణ అధికసంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

పెదకంకలంలో కాలువల్లో పూడికతీత

విశాలాంధ్ర-సీతానగరం: మండలంలోని పలు గ్రామాల్లో కాలువల్లో పేరుకుపోయిన పూడికను, పారిశుధ్య నిల్వలు తొలగించే కార్యక్రమాన్ని నిర్వ హిస్తున్నట్లు మండల పంచాయతీ విస్తరణ అధికారి వర్మ చెప్పారు. పెదంకలం గ్రామ పంచాయతీలో సర్పంచ్ బలగ శ్రీనివాసరావు, సెక్రటరీ కె. గౌరీశ్వరి , గ్రామ వాలంటీర్లు దగ్గరుండి పర్యవేక్షణ చేస్తూ అన్ని వీధుల్లో కాలువల్లో పేరుకుపోయిన మురుగును తీశారు. బగ్గం దొరవలస పంచాయతీలో కూడా తీయడం జరిగిందని సర్పంచ్ నారాయణరావు, సెక్రటరీ కె.శ్రీనివాసరావులు చెప్పారు. గుచ్చిమి గ్రామపంచాయతీలో కూడా కాలువల్లో పేరుకుపోయిన పూడికను పారిశుధ్య నిల్వలు తొలగించే కార్యక్రమాన్ని నిర్వహించారు.సర్పంచ్ మర్రాపు శ్రీదేవి, సెక్రటరీ టి. వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

తాగునీటికి ఇబ్బంది లేకుండా చర్యలు

విశాలాంధ్ర-పార్వతీపురం రూరల్: మండలంలోని చిన బొండపల్లి గ్రామంలో తాగునీటికి ఇబ్బంది లేకుండా శివారం చర్యలు చేపట్టారు. సర్పంచ్ గండి శంకర్రావు ఆధ్వర్యంలో గ్రామీణ పారిశుధ్య విభాగం సిబ్బందితో పైపులైన్లను మరమ్మతు చేయించారు ఇటీవల గ్రామంలో ప్రధాన రహదారి పనులు జరిగిన సమయంలో పైప్‌లైన్ మరమ్మత్తు జరగడం వలన కొంత ప్రాంతం ప్రజలకు తాగునీటికి ఇబ్బంది ఏర్పడింది విషయం గమనించిన సర్పంచ్ శంకర్రావు పనులను చేపట్టారు ఎటువంటి సమస్యలున్న గుర్తించి స్థానిక ఎమ్మెల్యే అలజంగి జోగారావు ద్వారా పరిష్కారానికి కృషి చేస్తామని సర్పంచ్ శంకర్రావు అన్నారు.

వ్యక్తి హత్య కేసులో ఇరువురు అరెస్టు

విశాలాంధ్ర-బొబ్బిలి : గత సంవత్సరం 2022 అక్టోబర్ నెల 28న గుర్తు తెలియని మృతదేహం కలవరాయి (గ్రామ శివారులో ఒక బావిలో తేలుతుందని కలవరాయి గ్రామ విఆర్ఓ పెంట లక్ష్మీ రిపోర్టు మేరకు బొబ్బిలి పోలీసులు అనుమానస్పద మృతి కింద కేసు నమోదు చేశారు. తదుపరి నేర స్థలం పరిశీలించి, శవ పంచనామా ద్వారా అది హత్య అని ప్రాథమిక నిర్ధారణతో సదర కేసునే ఐపిసి సెక్షన్ 302 సెక్షన్ కింద నమోదు చేశారు. నాటి నుండి కేసు విచారణ చేపడుతున్న బొబ్బిలి పట్టణ పోలీస్ స్టేషన్, సిఐ నాగేశ్వరరావు ఈ హత్య కేసులో ప్రధాన నింది తులు మండలం కలవరాయి గ్రామానికి చెందిన పదాల అప్పన్న అలియాస్ మంగమ్మ, సన్యాసి లేట్ అప్పయ్య,(53) గుడిపూడి నారాయణ రావు(38) లను నిందితులుగా గుర్తించారు. వివరాల్లోకెళ్తే.. మృతుడు కలవరాయి గ్రామానికి చెందిన పాము సింహాచలం గా నిర్ధారణ అయింది... ముద్దాయి పదాల అప్పన్న అలియాస్ మంగమ్మ కి మతి స్థిమితం బాగలేని కుమార్తె కలదు.. పెళ్లి చేసినప్పటికీ కొన్ని అనివార్య కారణాలవల్ల ఆమె పదాల అప్పన్న ఇంట్లోనే ఉండిపోవడంతో, మృతుడు పాము సింహాచలం ఆమెకి మాయమాటలు చెప్పి శారీరకంగా లొంగదీసుకున్నాడని ఇది గమనించిన పదాల అప్పన్న, పాము సింహా చలంను వారించిన, నచ్చచెప్పిన, తన వైఖరిలో మార్పు రాలేదని. దీంతో విసిగిన అప్పన్న సింహాచలం చంపేయాలని నిర్ణయించుకొని, తన మండలంలోనే వరిచేస్తున్న గుడిపూడి నారాయణరావు సహకారం తీసుకున్నారు.. గుడిపూడి నారాయణరావు పదాల అప్పన్న వద్ద 20 వేల రూపాయలు అప్పుగా తీసుకొని ఉండటం వల్ల, ఈ హత్యకు సహకరిస్తే ఆ డబ్బులు మాఫీ చేస్తానని చెప్పడంతో గుడిపూడి నారాయణరావు కూడా ఈ హత్యకు సహకరించి, 2022 సంవత్సరం దసరా వెళ్లిన మూడు రోజుల తర్వాత పథకం ప్రకారం సదరు పాము సింహాచలం ను ఇరువురు బలంగా కొట్టి, చంపి, శరీరానికి స్టోన్ రాయి కట్టి కలవరాయి సమీపంలో ఉన్న బావిలో పడవేయడం జరిగిందని తెలిపారు. కొద్ది రోజుల నుంచి పోలీసులు అనుమానితులను విచారిస్తూ ఉండడంతో ముద్దాయిలు ఎవరెవరో తెలిసిపోతుందని అనే భయంతో తాగిన మైకంలో మచ్చి గంగమ్మ(పాము సింహాచలం కి బంధువు) అనే వ్యక్తికి గుడిపూడి నారాయణరావు, పాము సింహాచలం చంపిందీ మేమే అనే చెప్పడం జరిగింది. వెంటనే మచ్చి గంగమ్మ విషయం పోలీసులకు చెప్పడంతో, పోలీసులకు విషయం తెలిసిపోయిందని గ్రామం నుండి వెళ్లిపోయి కలవ రాయి గ్రామానికి చెందిన గ్రామ సర్పంచ్ ముందు సదరు ఇద్దరు నేరస్తులు జరిగిన విషయం వారికి చెప్పి పోలీసులకు లొంగిపోయారు. నిందితులను పోలీసులు అదుపులో తీసుకొని రిమాండ్ కు తరలించినట్టు విలేకరులకు తెలిపారు.

1.49 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ

విశాలాంధ్ర-పార్వతీపురం/పార్వతీపురం టౌన్: జిల్లాలో 1.49 లక్షల మెట్రిక్ టన్నుల (78 శాతం) ధాన్యం సేకరణ పూర్తిచేసినట్లు పౌర సరఫరాల జిల్లా మేనేజరు దేవ్మకనాయక్ తెలిపారు. ధాన్యం సేకరణ లక్ష్యం 1.91 లక్షల మెట్రిక్ టన్నులు కాగా ఇప్పటి వరకు 346 కోట్ల రూపాయలు విలువచేసే లక్షా నలబై తొమ్మిది వేల మెట్రిక్ టన్నులు సేకరణ పూర్తి చేసినట్లు తెలిపారు. 1.91 లక్షల మెట్రిక్ టన్నుల లక్ష్యానికి గాను జిల్లాలో 235 రైతుభరోసా కేంద్రాలలో 31,139 రైతులకు చెందిన 1.82 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం షెడ్యూలు చేయడం జరిగిందన్నారు. రైతుల నుండి సేకరించిన 1.49 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యానికి 212 కోట్ల రూపాయలు మిల్లర్ వద్ద రశీదులు జనరేట్ కాగా అందులో 76 కోట్లరూపాయలు చెల్లింపులు జరిగా యని, 136 కోట్ల రూపాయలు బ్యాంకుల నుండి చెల్లింపులు జరుగుతున్నాయని తెలిపారు. లేబరు, గోనెలు సమకూర్చుకున్న రైతులకు లేబరు చార్జీలుగా ఒక లక్ష నలబై ఏడు వేలరూపాయలు, గోనెలకు ఎనిమిది లక్షల పదిహేడు వేల రూపాయలు చెల్లింపులు జరిగాయన్నారు.

సఖీ గ్రూపులు జిల్లాకలెక్టర్ మానస పుత్రికలు

జెడ్పీటిసి ఎస్ అప్పారావు

విశాలాంధ్ర-వేపాడ: జిల్లాలోని మహిళలంతా విద్య ఆరోగ్యపరంగా ఉన్నతి స్థితికి చేర్చాలన్న తలంపుతో జిల్లా కలెక్టర్ ఏ సూర్యకుమారి సఖీ గ్రూపులను ఏర్పాటు చేశారని జెడ్పీటీసీ ఎస్ అప్పారావు అన్నారు. స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో శనివారం నిర్వహించిన సఖీ గ్రూపుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ భగవంతుడు సర్వప్రా ణులను సృష్టిస్తే బ్రహ్మ మనుషులను సృష్టించిన మహోన్నతమైన ఆడి మహత్తరం కొనియాడారు. ఐసిడిఎస్ సీడీ పీఓ ఆర్ ఉమాదేవి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మండల ప్రత్యేకాధికారి లక్ష్మినారాయణ మాట్లాడుతూ మహిళల జీవితంలో బాల్యం, టీనేజ్ వయసుకు ఎంతో ప్రాముఖ్యత ఉందన్నారు. 9ఏళ్ల వయసు నుంచి 19ఏళ్ల వయసు వచ్చేవరకు పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా వివాహ వయసుకు చేరుకుంటే శరీరంలో అనేక మార్పులు చోటుకొని ఆరోగ్యవంతమైన దాంపత్య జీవితం, పిల్లలు కలుగుతారన్నారు. వేపాడ, బొద్దాంప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు డాక్టర్ ధరణి, డాక్టర్ రమాదేవి మాట్లాడుతూ 21ఏళ్ల యుక్త వయసు వచ్చేవరకు వివాహాలు చేసుకోకూడదని తద్వారా ఆరోగ్యవం తమైన పిల్లలు పుడతారన్నారు. ఈ రోజుల్లో కూడా కొంతమంది ముగ్గురేసి పిల్లలకు జన్మనివ్వడంవల్ల తల్లి ఆరో గ్యం చెడుతుందన్నారు. మండల విద్యాశాఖాధి కారిణి శ్రీదేవి మాట్లా డుతూ నేటి సమాజంలో ఆడ మగ అన్న తేడా లేకుండా అందరినీ సమాన దృష్టితో చూసి ఒకే స్కూలులో చదివించాలన్నారు. మండల పంచాయితీ విస్తరణ అధికారి సూర్యనారాయణ మాట్లాడుతూ ప్రతినెలా ఒకటో శనివారం మండల స్థాయిలోను నాలుగో శనివారం సచివాలయంస్థాయిలోను సఖీ గ్రూపుల సమావేశాలు నిర్వహించి మహిళా సాధికారత ఆరోగ్యం కోసం కృషి చేయాలని కోరారు. వైఎస్సార్ క్రాంతి పథం ఏపిఎం రొంగలి శ్రీనివాసరావు మాట్లాడుతూ బాల్య వివాహాలు చేసుకోకూడదని సూచించారు.అనంతరం మహిళలందరిని ఆలోచింపచేసే విధంగా శ్రీనివాసరావు ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఇంకా ఎంపీటిసి గంగమ్మ, ఐసిడిఎస్ సూపర్వైజర్లు కామేశ్వరి, భాగ్యవతి, పంచాయతీ కార్యదర్శులు, వెలుగు వీఓఏలు, మహిళా పోలీసులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

జగనన్న లేఅవుట్ ను సందర్శన చేసిన అధికారులు

విశాలాంధ్ర-సీతానగరం: మండలంలోని బక్కుపేట గ్రామపంచాయతీలో జగనన్న లే అవుట్ ను ఎంపిడిఓ కృష్ణ మహేష్ రెడ్డి, హౌసింగ్ ఏఈ జానకిరామ్, ఈఓపిఆర్డీ వర్మలు శనివారం సందర్శన చేశారు. త్వరితగతిన ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయాలని కోరారు.సకాలంలో ఇళ్లు నిర్మాణాలు చేసినవారికి బిల్లులు కూడా చెల్లిస్తున్నట్లు చెప్పారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ అప్పారావు, మాజీ సర్పంచ్ సూర్యనారాయణ, సెక్రటరీ పోలి నాయుడు ,సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు,లబ్ధిదారులు పాల్గొన్నారు.

నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి

పురస్కరించుకుని జిల్లా స్థాయి పోటీలు

విశాలాంధ్ర-విజయనగరంటౌన్: నెహ్రూ యువ కేంద్ర విజయనగరం,భారత ప్రభుత్వం, యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ వారు పార్లమెంట్ సెంట్రల్ హాల్ లో జరగనున్న నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి కార్యక్రమంలో జనవరి 23, 2023 న నేతాజీ సుభాష్ చంద్రబోస్ పుట్టినరోజును పురస్కరించుకుని, గౌరవనీయులైన ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోడి గారి సమక్షంలో పార్లమెంట్ సెంట్రల్ హాల్లో అనర్గళంగా మాట్లాడే యువతి యువకుల ఎంపికై స్థానిక ఎమ్ ఆర్ కోట డిగ్రీ కళాశాల కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా యువజన అధికారి జి.విక్రమాదిత్యా మాట్లాడుతూ, ప్రధాన మంత్రి నరేంద్ర మోడితో సంభాషించగల అవకాశానికై,భారతదేశ, అన్ని రాష్ట్రాలను ప్రాతినిధ్యం వహించే 27 మంది యువతి యువకులను ఎంపిక చేయనున్నారని జాతీయ స్థాయిలో తాజా పోటీని నిర్వహిస్తున్నామని,స్క్రీనింగ్ లో భాగంగా జిల్లా స్థాయి నుండి వి.వైష్ణవి శ్వేత,రాష్ట్ర స్థాయికి పంపించడం జరుగుతుందని అని తెలిపారు. రాష్ట్ర స్థాయిలో గెలుపొందిన వారి నుండి ఒకరికి జాతీయ స్థాయికి ఎంపిక చేసి పార్లమెంట్కు పాల్గొనడానికి ఢిల్లీకి పంపిస్తామని తెలిపారు. సరోజ కుమార్ అస్సోసియేట్ ప్రొఫెసర్ ఎం.ఆర్ స్కూల్ ఆఫ్ ఫార్మసీ కళాశాల,శతక లెక్చరర్ ఎంఆర్ హెచ్ ఓడీ రాజనీతి శాస్త్రం విభాగం,జిల్లా యువజన అధికారి జి.విక్రమాదిత్య, స్క్రీనింగ్ కమిటీకి న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ సూర్యా కాంతి,ఎన్.ఎస్.ఎస్ పి.ఓ. భూలాక్ష్మి,చంద్రశేఖర్,ఎన్.వై.కె సిబ్బంది పృథ్వి, హేమంత్,భరత మరియు శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ ఉద్యమ నేత మార్పు బాలకృష్ణమ్మ

ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు డి ఈశ్వరరావు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : ఉపాధ్యాయ ఉద్యమ నేత దివంగత మార్పు బాలకృష్ణమ్మ అని ఏపీటీఎఫ్(1938) జిల్లా అధ్యక్షులు డి ఈశ్వర రావు అన్నారు. శనివారం దివంగత మార్పు బాలకృష్ణమ్మ వర్ధంతి సభను ఏపీటీఎఫ్ జిల్లా కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సదాశివరావు, డి ఈశ్వరరావు మాట్లాడుతూ దివంగత మార్పు బాలకృష్ణమ్మ ఉపాధ్యాయ సంక్షేమానికి విద్యారంగం అభివృద్ధికి సమాజ శ్రేయస్సుకు ఎంతో కృషి చేశారని తెలిపారు శాసనమండలి సభ్యులుగా ఉపాధ్యాయ సంక్షేమానికి కృషిచేసి, ఉపాధ్యాయ జీవితాల్లో మార్పు తీసుకురావడానికి ఎంతో కృషిచేశారని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఆర్ కృష్ణ, ఎస్ వి వైదిరాజు, ఎస్ శ్రావణి, ఎవి శ్రీనివాస సరావు, ఎంవి రమణ ,వై మధుసూదనరావు తదితరులు పాల్గొన్నారు.

సఖి సమీక్ష సమావేశం

విశాలాంధ్ర-గరివిడి: మండల అధ్యక్షురాలు మీసాల విజయలక్ష్మి అధ్యక్షతన ఎంపీడీఓ కార్యాలయం-గరివిడిలో మండల స్థాయి సఖిబృందం సమీక్ష సమావేశం నిర్వహించారు. విజయనగరం జెడ్పీ సీఈఓ, ఎం.అశోక్‌కుమార్, గౌరవనీయులైన మండల ప్రత్యేక అధికారి వై వి రమణ, జె డి ఎ హెచ్ విజయనగరం, జెడ్పిటిసి సభ్యులు, వాకాడ శ్రీనివాసరావు,మాజీ ఎంపిపి చైర్మన్ మీసాల విశ్వేశ్వరరావు, తహశీల్దార్ లక్ష్మణ్, బీపురుపల్లి, అందరు మండల స్థాయి అధికారులు సఖి సంబంధిత సచివాలయం కార్య కర్తలు పాల్గొన్నారు. గరివిడి మండలంలో 140 సఖీ గ్రూపులు ఉన్నాయి, 3789 మంది సఖీ గ్రూప్ సభ్యులు 9-21 సం వత్సరాల వయస్సు గలవారు ఉన్నారు. ఎం'ఖ్యా.సి జిఎస్‌బి కాంప్లెక్సులో నెలవారీ సమావేశాలు జరుగుతున్నాయి. వారి రోజువారీ జీవితంలో వారు ఎదుర్కొంటున్న కష్టాలను చర్చించుకుంటున్నారు. తమ బృంద సమావేశాలలో గుర్తించిన అన్ని సమస్యలను మండల ప్రత్యేక అధికారి ద్వారా జిల్లాకు నెలవారీగా పంపడానికి మండల బృందం ద్వారా ఏకీకృతం చేయబడి నివేదిక రూపొం దుతుంది. ఈ ఏడాది నుంచి మండల వ్యాప్తంగా అన్ని గ్రామా ల్లో నెలవారీ థీమ్‌ల ఆధారిత చర్చలను అనుసరిం చాలని మండల సమీక్షా సమావేశం తీర్మానం చేసింది. ఈ థీమ్‌లు తరువాతి నెలవారీ సమావేశం పునరావృత మవుతాయి. చర్చలు, తీర్మానాలు, అవగాహన... కార్యక్రమాలు వివైనా ఈ థీమ్-సెంట్రిక్ విధానం గా గ్రౌండ్/గ్రూప్ స్థాయిలో క్రమం తప్పకుండా అమలు చేయబడతాయి.

ఎఫ్ఐపివి టీకా పరిశీలన

విశాలాంధ్ర-బెలగాం : సార్వత్రిక టీకా షెడ్యూల్ లో ఈ సంవత్సరం%% నుండి అదనంగా చేర్చిన ఎఫ్ఐపివి టీకాను జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి (డిఐఓ) డాక్టర్ టి. జగన్మోహనరావు శనివారం మునిసిపాలిటీ లోని 25, 26 వార్డుల్లో వైద్య సిబ్బంది నిర్వహించిన టీకా కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంతవరకు ఎఫ్ఐపివి 6 వారాలు, 14 వారాల వయస్సు పిల్లలకు మొదటి, రెండవ డోసులు వేయడం జరుగుతుందని ఈ సంవత్సరం నుండి వైద్య ఆరోగ్య శాఖ సూచనల మేరకు మూడవ డోసు 9 నెలలు నిండిన పిల్లలకు వేస్తున్నామని, మండలంలో మొత్తం 25 మంది పిల్లలకు ఎఫ్ఐపివి టీకా మూడవ డోసు వేయడం జరిగిందని తెలిపారు. టీకా నిర్వహణ రికార్డులను పరిశీలించి సిబ్బందికి తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్లు పుష్ప, జయ గౌడ్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఉగాది నాటికి గృహ నిర్మాణాలు పూర్తి చేయాలి

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: జగనన్న గృహాలను ఉగాది నాటికి లబ్ధిదారులు పూర్తి చేయాలని మున్సిపల్ కమిషనర్ రామప్పల నాయుడు అన్నారు. శనివారం హౌసింగ్ డే సందర్భముగా మునిసిపాలిటీ పరిధిలోగల కారాడవలస లేఅవుట్, పార్వతీపురం సి లే అవుట్ లో గల 230 ప్లాట్ లను ఆయన పరిశీలించారు. అనంతరం లబ్ధిదారులతో మాట్లాడి ఉగాది నాటికి నిర్మాణ పనులు పూర్తి చేయాలని కోరారు. లబ్ధిదారుల లేఅవుట్లలో ఉన్న సమస్యలను తెలపగా ఈ సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో హౌసింగ్ సిబ్బంది సెక్రటరీలు పాల్గొన్నారు.

శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయ నిర్మాణానికి రూ.50వేలు ఆర్థిక సాయం

విశాలాంధ్ర-వేపాడ:నియోజకవర్గంలోని లక్కవరపుకోట మండలం,లచ్చంపేట గ్రామంలో సుమారు 80లక్షల వ్యయంతో నిర్మిస్తున్న శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయానికి,వేపాడ తెలుగు దేశం పార్టీ మండల అధ్యక్షుడు గొంప వెంకట రావు ఆలయ నిర్మాణం కొరకు 50 వేల రూపా యలు ఆర్థిక సహాయం అందించారు. అలాగే ఈ వెంకటేశ్వరస్వామి ఆలయ నిర్మాణంలో భాగస్వామ్యం అద్భుతమని తెలిపారు.ఆలయ నిర్మాణం పూర్తయ్యేంత వరకు ఆలయ కమిటీకి తనవంతు సహాయ,సహకారాలు ఎల్లప్పుడూ ఉంటా యన్నారు. కార్యక్రమంలో ఆలయ ప్రెసిడెంట్ చాగంటి గౌతమశాస్త్రి,సెక్రెటరీ గుమ్మడి రవి శంకర్,కోశాధికారి అల్లు గౌరినాయుడు, ఆలయ ప్రధాన అర్చకులు నేతేటి మధు కుమార్ శర్మ, మరియు అల్లు వెంకటరమణ,అల్లు జోగినా యుడు,భూమిరెడ్డి దేముడు,భూమిరెడ్డి నరసింహ మూర్తి పాల్గొన్నారు.

వర్కర్స్ కొరత నియంత్రణకు చర్యలు : మన్యం డీడీ

విశాలాంధ్ర-సీతంపేట: మన్యంలో శనివారం పోస్ట్ మెట్రిక్ గర్ల్స్ వసతిగృహాన్ని పార్వతీపురం మన్యం డిడి సూర్యనారాయణ పరిశీలించారు. ఈ సందర్భంగా విలాకరులతో మాట్లాడుతూ పోస్ట్ మెట్రిక్ వసతిగృహాలు, ఆశ్రమ పాఠశాలలో 4వ తరగతి సిబ్బంది కొరత ఎక్కువగా ఉన్నదని విద్యార్థులకు భోజనాలు తయారు చేయడానికి వంట మనుషులు, క్లీనింగ్ చేయడానికి,స్కూల్ నైట్ వాచ్మెన్ ల కొరత ఎక్కువగా ఉన్నదని ప్రతి వసతి గృహానికి ముగ్గురు నుండి 5 గురు వరకు సిబ్బంది నియమించే విధంగా ప్రభుత్వానికి నివేదికలు పంపామని తెలిపారు. అదే విధంగా వసతి గృహాలకు మెనూ బిల్లులు ఆగస్టు నుండి డిసెంబర్ వరకు బిల్లులు ఆన్లైన్ ద్వారా సి ఎఫ్ ఎం ఎస్ పంపించడం జరిగిందని త్వరలో బిల్లులు అన్ని పాఠశాలలకు జమవుతాయని తెలిపారు. కార్యక్రమంలో ఏ

పెన్షన్ల పెంపుతో పేదలకు జీవన భద్రత

విశాలాంధ్ర-శృంగవరపుకోట: పెన్షన్ల పెంపుతో పేదలకు ముఖ్యమంత్రి జీవన భద్రత, వృద్ధులు, వితంతువులు, వికలాంగులకు కుటుంబాల్లో భరోసా కల్పించారని ఎంపీపీ ఇందుకూరి సుధారాజు అన్నారు. ఎస్.కోట మండలం, ముషిడిపల్లి లో సామాజిక భద్రత పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని శనివారం చేపట్టారు. ఈ సందర్భంగా వైస్ ఎంపీపీ మాట్లాడుతూ రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశంలో ఎక్కడా లేవని, ప్రజలందరు మనసున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని మరలా వచ్చే ఎన్నికల్లో మరోసారి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ శ్రీమతి సొలుబొంగు దారప్పు, మాజీ సర్పంచులు కడలు, సన్యాసిరావు, సత్తారావు, మహాలక్ష్మిదేవుడు, ఇంఛార్జ్ ఎం.పి.డి.ఓ శ్రీనివాసరావు, గ్రామ పంచాయితీ కార్యదర్శి, వాలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.

జీవో ఒకటితో పౌరహక్కులపై దాడి

రౌండ్ టేబుల్ లో వక్తలు



విశాలాంధ్ర-బొబ్బిలి : పౌర హక్కులపై దాడి చేసేందుకే రాష్ట్ర ప్రభుత్వం జీఓ ఒకటి తీసుకువచ్చిందని టీడీపీ సీనియర్ నాయకులు రౌతు రామమూర్తి, సీపీఎం పట్టణ అధ్యక్షులు పి.శంకరరావు, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మువ్వల శ్రీనివాసరావు, సీపీఐ పట్టణ అధ్యక్షులు మునకాల శ్రీనివాస్ అన్నారు. గంటి ప్రసాదం భవనంలో జీవో ఒకటికు వ్యతిరేకంగా రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈసందర్భంగా రౌతు రామమూర్తి మాట్లాడుతూ ప్రభుత్వం పై వ్యతిరేకత పెరగడంతో ప్రతిపక్ష నేత చంద్రబాబు సభలకు వేలాది సంఖ్యలో జనం రావడంతో అభద్రతతో రాష్ట్ర ప్రభుత్వం జీఓ ఒకటి తీసుకువచ్చిందని చెప్పారు. బ్రిటిష్ కాలం నాటి జీఓను వైసీపీ ప్రభుత్వం అమలు చేయడం దుర్మార్గమన్నారు. సీపీఎం, సీపీఐ, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు పి.శంకరరావు, మునకాల శ్రీనివాస్, మువ్వల శ్రీనివాసరావు మాట్లాడుతూ పోరాటాలు, నిరసనలను అణచివేసేందుకు జీఓ ఒకటిని ప్రభుత్వం తీసుకువచ్చిందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలతో ప్రజలు, కార్మికులు, ఉద్యోగులు, రైతులు రోడ్డుపైకి వస్తున్నారన్నారు. నిరసన తెలిపే హక్కుపై దాడి చేసేందుకు జీఓ ఒకటి ఉపయోగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జీవో ఒకటిని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. జీవో ఒకటి రద్దు కోసం పోరాటం చేసేందుకు రౌండ్ టేబుల్ సమావేశంలో తీర్మానం చేశారు. కార్యక్రమంలో కిర్లెస్ ఉద్యోగుల సంఘం మండల అధ్యక్షులు కర్ర సత్యనారాయణ, సీఐటీయూ మండల అధ్యక్షులు ఎన్.గోపాలం, రైతు కూలి సంఘం నాయకులు వి.కృష్ణ, ఇప్పా నాయకులు పి.లక్ష్మణరావు, తదితరులు పాల్గొన్నారు.

12 అంగన్వాడీ ఉద్యోగాలకు ఐటిడిఏ లో ఇంటర్వ్యూలు



విశాలాంధ్ర-సీతంపేట: ఐటీడీఏ పరిధిలో గల సారవకోట, కొత్తూరు ప్రాజెక్టు పరిధిలో గల 12 అంగన్వాడీ ఉద్యోగాలకు గాను 17 మంది దరఖాస్తు చేసుకోగా శనివారం ఐటిడిఏలో నిర్వహించిన ఇంటర్వ్యూలకు 17 మంది హాజరయ్యారని ఐటీడీఏ పిఓ నవ్య తెలిపారు. ఈ రెండు ప్రాజెక్టు పరిధిలో ఇంటర్వ్యూలకు హాజరు అయిన వారికి వ్రాత పరీక్ష మరియు మౌఖిక పరీక్షలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ డిప్యూటీ డిఎం హెచ్ ఓ కే విజయ పార్వతి, టెక్కలి ఆర్డీఓ ఆఫీస్ ఏఓ మరియు సిడిపిఓ రంగలక్ష్మి పాల్గొన్నారు.

అంట్లవరంలో గ్రౌండ్ ట్రూథింగ్ రీ సర్వే

విశాలాంధ్ర-తెర్లాం: మండలం లోని అంట్లవర గ్రామ రెవెన్యూ లో శనివారం వైఎస్సార్ జగనన్న శాశ్వత భూ హక్కు మరియు భూ రక్ష పథకం'లో భాగంగా గ్రౌండ్ ట్రూథింగ్ రీ సర్వే పర్వ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల తహశీల్దార్ డి.రాజేశ్వరరావు మాట్లాడుతూ సర్వే టీమ్ వచ్చినపుడు మీ యొక్క ప్రతి పొలమును సంబంధించి సరిహద్దులు చూపించి అదే విధంగా అనుభవ దారుని పేరును రాయించుకుని సదరు భూమి రైతులకు ఎలా దాఖలు పడినదో సంబంధిత డాక్యు మెంట్స్ చూపించవలసినదిగా కోరి యున్నారు. దీనికి రైతులు యొక్క సహకారము ఉన్నట్లయితే స్పష్టమైన హద్దులను గుర్తించడం జరుగుతుందని తెలియజేసారు. ఈ సర్వేలో ప్రభు త్వ భూములను జిరాయితీ భూములను స్పష్టమైన హద్దుల తో పాటో గుర్తించడం జరుగుతుందని వాటి వివరాలు సంబం ధించి రైతులకి తెలియజేయడం జరుగుతుందని తాశీల్దార్ తెలియజేశారు.కార్యక్రమంలో మండల సర్వేయర్ వెంకట రమణ, గ్రామ రెవెన్యూ అధికారి,గ్రామ సర్వేయర్ అంట్లవర సర్పంచ్ అయిన బూరాడ శాంతినాయుడు, సర్వే సిబ్బంది పాల్గొన్నారు.

క్రీడల్లో ప్రతిభ చాటిన సాయిరంగా పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు

విశాలాంధ్ర-శృంగవరపుకోట : విజయనగరం గవర్నమెంట్ పాలిటెక్నిక్ మైదానంలో జరిగిన ఇంటర్ పాలిటెక్నిక్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్-2023 శృంగవరపుకోట మండలం పోతనపల్లి గ్రామంలో గల సాయిరంగా పాలిటెక్నిక్ విద్యా ర్థులు ప్రతిభ చాటారని ప్రిన్సిపాల్ మధుపావని వెల్లడించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లా స్థాయిలో వాలీబాల్ తో సహా ట్రిపుల్ జంప్, బ్యాడ్మింటన్లో విజయం సాధించారు.

మహారాజా లా కళాశాలను ప్రభుత్వమే నడిపించాలి

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: మహారాజా లా కళాశాలను ఎయిడెడ్ ద్వారా ప్రభుత్వమే నడిపించాలని శనివారం పట్టణ పౌర సంక్షేమ సంఘం కార్యదర్శి రెడ్డి శంకర్రావు అధ్యక్షతన ప్రజా సంఘాల రౌండ్ టేబుల్ సమావేశంలో తీర్మా నం చేశారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ లా కళాశాలను కొనసాగించేందుకు ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని, ఈ విషయంపై ఇప్పటికే డిప్యూటీ స్పీకర్ కోల గట్ల వీరభద్ర స్వామి కు, దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికా రులకు వినతులు ఇచ్చామన్నారు. కార్యక్రమంలో లా కళాశాల విద్యార్థులు ఎం వి ఎన్ వెంకటరావు ప్రకాష్ ఎం ఆర్ ఎయిడెడ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు జయపాల్, విశ్వ భూషణ్ ,వర్మ, డి వి ఎస్ యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి చిట్టిబాబు, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కే సురేష్, నగర కార్యదర్శి రమణ, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు వెంకటేష్, డివైఎఫ్ఐ నాయకులు గణేష్ తదితరులు పాల్గొన్నారు.